


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

08 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


హామీల అమలుపై

# చేతులెత్తేసిన రేవంత్‌రెడ్డి





కోదాడ, **నవభూమి** : కల్లబొల్లి మాటలతో ఎన్నికల్లో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అప్పులు పుట్టడం లేదంటూ నిసిగ్గుగా చెబుతూ, హామీలు అమలు పరచలేమని చేతులెత్తేసిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం కోదాడలోని తన నివాసంలో వరంగల్‌లో ఈ 27న జరిగే బీఆర్ఎస్ రజోత్సవ సభ పోస్టర్‌ను పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజా పాలన మరచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఎవరికి వారు అందినకాడికి దోచుకుంటూ రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఫైలు కదలాలంటే 15 శాతం, 20 శాతం కమీషన్ ఇవ్వకపోతే మంత్రులు సంతకాలు పెట్టడం లేదని బహిరంగంగా కాంట్రాక్టర్లు నెత్తి నోరు బాదుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ప్రతి పనికి ఒక రేటు, భవిష్యత్‌లో ఇక అధికారంలోకి వచ్చేది లేదనే భావనతో అవకాశం ఉన్నప్పుడే ఇబ్బడి ముబ్బడిగా దండుకుంటున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వరి పంట పొట్ట దశకు వచ్చిందని సాగునీరు అందించమని అన్నదాతలు పెట్టిన పెడబొబ్బలు వారి చెవిన పడలేదన్నారు. పంటలు ఎండి రైతులు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన వ్యక్తే భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ సాగు నీరందించకపోవడం శోచనీయమన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్లలో విహారయాత్రలు చేస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నట్లు తెలిపారు.ఇక రైతుబంధు, రుణమాఫీ, పంటలకు బోనస్ అసంపూర్ణంగానే అమలు చేశారన్నారు. చివరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ కూడా ఇచ్చే స్థితిలో లేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. వరంగల్‌లో 27న జరిగే బీఆర్ఎస్ స్వర్ణోత్సవ సభకు కోదాడ నుంచి భారీగా తరలి వచ్చేందుకు విద్యార్థి, యువత, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకర అజయ్ కుమార్, కర్నిబండ సత్యనారాయణ, మండలాధ్యక్షుడు శీలం సైదులు, నర్సిరెడ్డి, తోగరు రమేశ్, జానకి, చారి, పట్టణ అధ్యక్షుడు నయీం, చింత కవిత, ఏలూరు వెంకటేశ్వరరావు, కోలా ఉపేందర్, శివాజీ, సంపేట ఉపేందర్, చంద్రం, మేదర లలిత, శివాజీ, జనార్ధన్, ఇమ్రాన్ ఖాన్, శెట్టి సురేశ్ నాయుడు, కర్ల సుందర్రావు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ చంద్ర స్వామి కళ్యాణం



సమస్యల పరిష్కారానికి సమ్మె నోటీసిచ్చిన

# పంచాయతీ కార్మికులు



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 7:-** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మిర్యాలగూడ శాఖ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మకు సోమవారం సమ్మె నోటీసు సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.మల్లేష్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు ఇవ్వాలని, గ్రీన్ చానెల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, బడ్జెట్లో వేతనాలకు నిధులు మంజూరు చేయాలని, సిబ్బందిని 2వ పిఆర్సీ పరిధిలోకి తీసుకురావాలనీ,జీఓ నెం.51 వి సవరించాలనీ, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని,కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ న్లు కల్పించాలనీ,పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని,పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని,ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలనీ, వేతనాలు చెల్లించాలి. పంచాయతీల అవసరాల ప్రాతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలని,కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలనీ,అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలనీ,మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.10,000లు కాకుండా రూ.20,000లు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఎం. రవినాయక్, ఎం.లక్ష్మీనారాయణ, పంచాయతీ యూనియన్ నాయకులు బుచ్చయ్య, హనుమ, శ్రీనివాస్ రెడ్డి, రవి, మల్లయ్య, శేఖర్ లు పాల్గొన్నారు.

# రక్తదానం చేయాలి





2

## హెచ్‌ఎన్‌ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలోఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండా గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు లిహెచ్ ఎన్.ఎస్ బ్రదర్స్‌లి ఆధ్వర్యంలో 30 మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు వేసవికాలంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్య మెరుగు కొరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కార్యక్రమం నిర్వాహకులు ఫౌండేషన్ సభ్యులు గుగులోతు నరేందర్ నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బ వెంకట్ రెడ్డి ఉపాధి హామీ కూలీలు వెంకట్రామ నాయక్ బాలు నాయక్ నాగరాజు జేత్రామ్ బచ్చులకూరి మైసలు చందర్రావు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికాసం విద్యార్థుల కవితవ్యం

### గడ్డిపల్లి మోడల్ స్కూల్లో-"చెలిమి-"మానసిక వికాసం-విద్యార్థుల భవితవ్యం"కార్యక్రమం




**గరిడేపల్లి నవభూమి:** పిఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో "మానసిక వికాసం-విద్యార్థుల భవితవ్యం" అనే అంశంపై ప్రముఖ మానసిక శాస్త్ర నిపుణులు, "డాక్టర్ స్రవంతి " పాల్గొని విద్యార్థులు పరీక్షలు ఎలా రాయాలి, మనకు ఎదురైన సమస్యలను ఎలా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి. అలాగే ప్రతి విద్యార్థి,మానసిక స్థైర్యాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలి అనే అంశంపై, విద్యార్థులతో మమేకమై, వారిలో ఉన్న చిన్నచిన్న భయాలను పోగొట్టి, ఒత్తిడి లేని జీవితాన్ని ఎలా కొనసాగించాలో సవివరంగా తెలియజేశారు.

పరీక్షా అంటే భయంతో కాకుండా ఇష్టంతో చదివితే భవిష్యత్తు బాగుంటుందని ప్రిన్సిపాల్ డా. జె.ప్రసన్న కుమారి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.కందుల శివకృష్ణ, విష్ణువర్ధన్,శైలజ, శాంతి ప్రియ, దామ్లా, మల్లికార్జున్ రెడ్డి, అనిల్, రమేష్, నాగుల్ మీరా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయాలి

◆ ప్రాణదాతలు కావాలి: డిఎస్పి రాజశేఖరరాజు









**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 7:-** జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. డిఎస్పి రక్తదాతలకు అభినందనలు తెలిపి మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చరు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలున్నాయని,మీ అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్తకొరత తీరాలంటే అపోహలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రసంశాపత్రాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్‌కు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ పీజీ కళాశాలల అధినేత ఆనుముల మధుసూదన్ రెడ్డి, ఫౌండేషన్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్, డాక్టర్ బాలాజీ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ దయాకర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారామ చంద్ర స్వామి కళ్యాణం

◆ కళ్యాణంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 07** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీలక్ష్మి నారాయణస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకుని సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళ్యాణకర్తలు మాజీ సర్పంచ్ తడక లతా వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చిఅనంతరం దేవాలయంలో వేసిన పూల పందిరిలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టింపజేసి వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణలు మధ్య కనుల పండుగ సీత రామచంద్ర స్వామి, సీతాదేవి కళ్యాణ్ వైభవం గా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ మహా అన్నదానం కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల తడక వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆలయ చైర్మన్ అంకం వినోద్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, అంకం మురళి, మర్రి నరసింహారెడ్డి, తడక గౌరీ శంకర్, సామాజిక సేవకుడు డాక్టర్ రావుల మోహన్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు మోటే మహేష్, చేరాల సుధీర్, వేషాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గునిగంటి సుభాష్, పెద్దల ముత్యాలు, సైదా గాని రాములు, పోన మౌని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేష్, గోశిక శివకుమార్, జింకల కుమార్ ,మోశం శ్రీను, చెరుకు శ్రీకాంత్, బోడ సత్యనారాయణ, చేరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి ,చేరాల మహేందర్ ,శెట్టి మణికుమార్, చింతల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# రాయినిగూడెం గ్రామంలో పెద్ద గుండు మైసమ్మ గుడి శంకుస్థాపన



**గరిడేపల్లి నవభూమి:** రాయినిగూడేం గ్రామంలో పెద్ద గుండు మైసమ్మ తల్లి గుడి శంకుస్థాపన కార్యక్రమం అంగ రంగ వైబోవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులైనటువంటి రాయపోలు బాబులు అయ్యగారు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజి గౌడ్ మాజీ సర్పంచ్ గురవమ్మ గురవయ్య యూత్ కాంగ్రెస్ నాయకుడు గుండు నరేష్ గుండు సైదులు వాసు గుండు అంజయ్య గుండు కాశయ్య గుండు గురవయ్య గుండు ప్రవీణు గుండు వెంకన్న గుండు వీరస్వామి గుండు సురేష్ గుండు వీరబాబు గుండు సైదులు గుండు రామంజి గుండు వీరబాబు గుండు బక్కయ్య గుండు రవి గుండు అంజయ్య గుండు హనుమంతు గుండు రాముడు గుండు లక్ష్మడు గుండు అంజయ్య గుండు కాశయ్య గుండు వెంకటేశ్వర్లు గుండు నాగేశ్వరరావు గుండు యువరాజ్ గుండు వెంకటనారాయణ గుండు సతీష్ గుండు లక్ష్మడు గుడిబండ వాసి గుండు వీరబాబు గుండు మట్టయ్య తది తరులు పాల్గొన్నారు

# టిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీకేడ్ల ఏర్పాటు

### మార్కండేయ నగర్‌లో బారికేడ్లు ప్రారంభిస్తున్న టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 07** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం స్థానిక మార్కండేయ నగర్ ప్రకాష్ నగర్ కాలనీల మధ్య ఉన్న రోడ్డు లో టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన భారీకేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ బారికెట్లను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి, బీబీనగర్ ముఖ్య రహదారి మధ్యలో ఉన్న మార్కండేయ నగర్ ప్రకాష్ నగర్ కాలనీలకు ప్రతినిత్యం రద్దీగా ఉండే వాహనాలతో ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో టి ఆర్ ఫౌండేషన్ తరపున తమవంతుగా ప్రమాదాలు నివారించాలని ఉద్దేశంతో బారికేడ్లుఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మాజీ కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు, మాజీ కో ఆప్షన్ నెంబర్ జల్ది నరసింహ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ , కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, నాయకులు కూరపాటి బాబు, కూరపాటి వెంకటేష్, గుండు నవీన్, జోగు శ్రీనివాస్, రుద్ర చంద్రప్రకాష్, కార్మిక సంఘం డైరెక్టర్లు గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత, టి ఆర్ యువసేన అధ్యక్షుడు వలం దాస్ ప్రవీణ్, భోగ నరసింహ, మైల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెసు మహానేతల సమక్షంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన శంకర్ నాయక్







**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 7:-** కాంగ్రెస్ పార్టీ మహానాయకుల తరలి రాగా హైదరాబాద్ శాసనమండలి చైర్మన్ ఛాంబర్లో సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన, నూతనంగా శాసనసభ నుండి ఎమ్మెల్యేల కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ను రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో పార్టీ పెద్దలు కుందూరు జానా రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎంపిలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ లు శంకర్ నాయక్ ను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నేటి నుండి 22వరకు పోషణ పక్షం విజయవంతం చేయాలి

### ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ మమత



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 7:-** మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్షం -2025 కార్యక్రమాలను ఈ నెల 8 నుండి 22 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విధిగా నిర్వహించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లను సోమవారం ఆదేశించారు. పోషణ పక్షం - 2025 లో నిర్వహించవలసిన వివిధ రకాల కార్యక్రమాలను 4 ప్రతిపాదిత థీమ్ లుగా , నిర్వహించాలన్నారు. మొదటి 1000 రోజులపై దృష్టి సారించాలని, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పొందాలన్నారు. సిఎంఎఎం, ఎస్ఎస్ఎఫ్పి మాడ్యూల్ అమలు ద్వారా పోషకాహార లోపం నివారించాలని ఆమె అన్నారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి మార్చేందుకు థీమ్ లను అనుసరించి వివిధ రకాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, భాగస్వామ్య ప్రభుత్వ శాఖలతో వివిధ కార్యక్రమాల నిర్వహణను సమన్వయం చేసుకోవాలని, పోషకాహార సూచికలను మెరుగుపరచడం కోసం ప్రాజెక్ట్ పరిధిలో పోషకాహార కేంద్రీకృత అవగాహనను తీసుకువచ్చి జనచైతన్యం కలిగించాలని కోరారు. ఎప్పటిలాగే పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అక్రమ ఇసుక రవాణ చేస్తున్న లారీ స్వాధీనం.. అదుపులో డ్రైవర్



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 7:-** మిర్యాలగూడ మండలం అద్దంకి నార్కెట్ పల్లి రహదారిపై రూరల్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సోమవారం ఉదయం 10 గంటలకు కిష్టాపురం గ్రామ సమీపంలోని ధాభాల వద్ద లారీ టిఎస్ 05 యుడి 1225 నెంబరు గలది అధిక ఇసుక లోడుతో పెట్రోలింగ్ సిబ్బందిని చూసి అతివేగంగా వెళుతుండగావిలారీని ఆపి లారీ డ్రైవర్ తో అతని వివరాలు, ఇసుకకు సంబంధించిన పత్రాలను అడగగా అతని పేరు బత్తుల రాజు నివాసం బొగ్గుల ధోనా గ్రామం డిండి మండలమని తెలిపాడన్నారు. తన లారీ యజమాని పేరు రాచకొండ నగేష్ గౌడ్ నివాసం నల్గొండ పట్టణమని తెలిపాడని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. అతని వద్ద ఇసుకలోడుకు సంబంధించిన ఎటువంటి పత్రాలు లేవని తెలపగా అట్టి ఇసుకలోడు లారీని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర





**పెన్‌పహాడ్, ప్రతినిధి ఏప్రిల్ 7 (నవభూమి)** ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు విని యోగించుకోవాలని తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ కోరారు. సోమవారం మండలం లోని మహమ్మదాపురం, అనాజిపురం తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక డిపిఎం ఆంజనేయులు, ఏపీఎం అజయ్ నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల్లో సరైన మద్దతు ధర పొందాలని దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ కూడా పొందాలని పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏవో అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు దామోదర్ రెడ్డి, ఆర్థికేశయ్య, ఏఈఓ స్వప్న, పవన్,దాసరి ధనలక్ష్మి, వివో ఏ కొండేటి విజయ, పల్ల నీరజ, భూక్య సుమతి, కొండేటి ఇందిరమ్మ, భూక్య సతీష్, భూక్య శ్రీనివాస్, కర్నాటి లింగయ్య, మామిడి కరుణాకర్, లక్కపాక శిరీష, తండు సరిత, నూకల నాగమ్మ తదితరులున్నారు.

# ఎంఎస్ఎన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి: పిట్టల అశోక్

**బీబీనగర్, నవభూమి:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంఎస్ఎన్ పరిశ్రమ సమాజ సేవకు కేటాయించాల్సిన సీఎస్ఆర్ నిధులు జమ చేయడం లేదని బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు. ఆ నిధులకు సంబందించిన వివరాలు తెలుపాలని కోరుతూ పార్టీ నాయకులతో కలిసి సోమవారం పంచాయతీ కార్యదర్శి జాకీరుద్దీన్‌కు ఆర్‌టీఐ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఎస్ఎన్ పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నట్లు తెలిపారు. పరిశ్రమ పక్కనే ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. రోగాలు గ్రామస్తులకు.. లాభాలు పరిశ్రమకు అన్నట్టుగా ఉందన్నారు. సీఎస్ఆర్ ద్వారా బీబీనగర్ గ్రామ పంచాయతీకి రావాల్సిన నిధులు జమ చేయకుండా పరిశ్రమ యాజమాన్యం వ్యవహరిస్తుందని ఆరోపించారు.

## ప్రజావాణిలో 5 ఫిర్యాదులు



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 7:-** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు ఐదు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.శ్రీనివాస్ శర్మ తెలిపారు. అనంతరం ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబుకు 4, విద్యుత్ సబ్ ఇంజనీర్ నవీన్లకు అందజేసినట్టు ఆయన తెలిపారు. ప్రజావాణిలో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, మిర్యాలగూడ, దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్లు రేఖల మమత, ఎన్. చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, ఆర్ అండ్ బి ఎంబి బేగ్, మోతిలాల్, ఎఇఇ మానస, మునిసిపల్ జెఎ శంకర్ లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని యాదాద్రి కలెక్టరేట్ ముందు ధర్నా



**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 07 :** అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయం ముందు సమస్యల పరిష్కారం కోసం లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 8లో మూడు ఎకరాలు ఖాళీగా ఉన్నందున అర్హులైన పేదలకు ఇవ్వాలన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో రెండు మాసాలుగా పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, నాయకులు పోతు ప్రవీణ్, యాట ఉపేందర్, భూ పోరాట కమిటీ సభ్యులు మోతే భవాని, సంపత్, పార్వతి, సంధ్య, సరిత, యాదమ్మ, శ్యామల, ఎల్లమ్మ, క్రాంతికుమార్, లక్ష్మి, నరసమ్మ, ఉపేంద్ర పాల్గొన్నారు.

## అర్వపల్లిలో ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ

**అర్వపల్లి నవభూమి:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల కేంద్రంలో పీహెచ్‌సీ డాక్టర్ భుక్యా నగేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆరోగ్యకరమైన ప్రారంభాలు.. ఆశాజనక భవిష్యత్‌లు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నగేశ్ మాట్లాడుతూ.. బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. గర్భధారణ, ప్రసవానంతర సమయాల్లో అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ సేవలను వివరించారు. అత్యవసర ప్రసూతి సంరక్షణ అలాగే శిశువులకు ప్రత్యేక సంరక్షణ వంటి ప్రాణాలను రక్షించే వనరులు ఏర్పాటు చేసుకోవడం ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, నర్సింగ్ ఆఫీసర్ కళమ్మ, గిరిజా, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



### కోతలు జోరందుకున్నా

# కొనుగోలు కేంద్రాలేవి?

**సూర్యాపేట, నవభూమి:** ఈ యాసంగి సీజన్‌లో సూర్యాపేట జిల్లాకు గోదావరి జలాలు రాకపోవడంతో లక్ష ఎకరాల్లో వరి పంట ఎండిపోయింది. మిగిలిన కొద్దిపాటి పంటను శతవిధాలా ప్రయత్నించి కాపాడుకున్న రైతులకు మార్కెట్లో మద్దతు ధర కరువైంది. ఓ వైపు వరి కోతలు జోరుగా సాగుతుండగా ఇంకా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు మాత్రం తెరుచుకోలేదు. దాంతో మిల్లర్లు, దళారులు చెప్పిందే చెప్పిందే ధరై కూర్చుంటున్నది. కాగా, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే గతం కంటే ధాన్యం తక్కువ వస్తుంది.. ఎండిన పంట లెక్క తేలుతుందని తెరువడం లేదా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇరవై రోజుల వ్యవధిలో అధికారులు మూడు సార్లు మీటింగ్ పెట్టి చర్చించారు తప్ప ఒక్కటంటే ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించలేదు. ఇప్పటికే జిల్లాలోని నాగార్జునసాగర్ ఆయకట్టులో 50 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. ఎస్ఆర్ఎస్పీ ఆయకట్టులో 30 శాతం పూర్తయ్యాయి. ఒక్క గోదావరి ఆయకట్టు పరిధిలోనే 2.50లక్షల్లో రైతులు వరి నాటు పెట్టగా, సాగునీరు లేక లక్ష ఎకరాలకు పైగా ఎండిపోయింది. ఉన్న కొద్దిపంటనైనా కాపాడుకోవాలని రైతులు నానా కష్టాలు పడ్డారు. లక్షల రూపాయలు అప్పులు చేసి బోర్ల మీద బోర్లు వేశారు. వాటిల్లోనూ నీళ్లు రాకపోవడంతో ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీళ్లు కొనుగోలు చేసి తడులు అందించారు. తీరా కొద్దోగొప్పో చేతికి వచ్చిన పంటను అమ్ముకుందామంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ఇదే అదునుగా మిలర్లు, వ్యాపారులు సిండికేట్ అయ్యి ధర తగ్గించి రైతులను దోచుకుంటున్నారు. జోరుగా వరి కోతలు%ొ% కనిపించని కొనుగోలు కేంద్రాలు



నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలోని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఇరవై రోజుల నుంచి వరి కోతలు నడుస్తున్నాయి. కాళేశ్వరం పరిధిలో గోదావరి ఆయకట్టు ఉన్న తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లో వారం క్రితం ప్రారంభమయ్యాయి. ఇప్పటికే 30 శాతం పూర్తయ్యాయి. కానీ, నేటికీ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. దాంతో రైతులు గత్యంతరం లేక ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే మద్దతు ధర క్వింటాకు రూ.2,302తోపాటు బోనస్ 500 కలిపి రైతుకు రూ.2,800 వరకు వస్తుంది. కానీ, మిలర్లు మాత్రం రూ.2వేల నుంచి 2,200కి మించి ధర పెట్టడం లేదు. కోతలు ఊపందుకుని ధాన్యం లోడ్లు వస్తున్న కొద్దీ ధర తగ్గిస్తున్నారు. మరోవైపు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో దొడ్డు రకం ధాన్యానికి మోడల్ ప్రైస్ రూ.1,900లోపే ఉంటున్నది. పైగా తేమ, బస్తా పేరిట రెండు కిలోల తరుగు తీస్తున్నారని రైతులు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రాల కోసం సమావేశాలు పెట్టిన జిల్లా అధికారులు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం విస్మయం గొల్పుతున్నది. ఐకేపీ కేంద్రం పెట్టకపోవడం వల్ల 56 వేలు నష్టపోయాను ప్రభుత్వం ఐకేపీ సెంటర్లు తెరువకపోవడంతో నేను పండించిన 142 క్వింటాళ్ల దొడ్డు రకం వడ్లను మిల్లుకు అమ్ముకున్నా. కింటాకు రూ.1,900 ధర మాత్రమే ఇచ్చారు. ఏవో కాకి లెక్కలు చెప్పి రూ.4,500 విలువ చేసే రెండున్నర కింటాలు తరుగు తీసి 140 క్వింటాలకు డబ్బులు కట్టిచ్చారు. అదే ఐకేపీ సెంటర్‌లో అమ్ముకుని ఉంటే మద్దతు ధర రూ.2,302 దక్కేది. తరుగు ఉండకపోయేది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం వల్ల 56వేల రూపాయలు నష్టపోయాను.

# కల్తీ మద్యం కేసులో ఐదుగురి అరెస్ట్

**నీలగిరి, నవభూమి:** కల్తీ మద్యం తయారు చేస్తున్న ఐదుగురిని నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 600 లీటర్ల స్పిరిట్, 660 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చండూరు మండల కేంద్రానికి చెందిన ఎర్రజెల్ల రమేశ్, మహ్మద్ జానీపాషా, సాయం ఉపేంద్ర, కనగల్ మండలం జి.ఎడవెల్లికి చెందిన బొమ్మరబోయిన భార్గవ్, చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన జాల వెంకటేశ్‌పాటో మరో ఇద్దరు కలిసి కర్ణాటకకు చెందిన శ్రీనివాస్‌గౌడ్ ద్వారా ముడి సరుకు తెప్పించుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. 2019లో హైదరాబాద్ శివారులో నకిలీ మద్యం తయారు చేసిన కేసులో మహ్మద్ జానీపాషాపై పలు కేసులు నమోదయ్యాయి. ఆరు నెలల క్రితం శ్రీనివాస్‌గౌడ్‌కు జానీపాషా ఫోన్ చేసి ఎన్నికల్లో మద్యం ఎక్కువ సేల్ అవుతుందని, నకిలీ మద్యం తయారు చేసి ఇస్తానని చెప్పాడు. రూ.5లక్షలు అడ్వాన్స్ ఇస్తే రూ.10 లక్షల మద్యం తయారు చేసి ఇస్తానని ఎర్రజెల్ల రమేశ్, దోమలపల్లి యాదగిరితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. తయారు చేసిన మద్యాన్ని నాంపల్లి మండల కేంద్రంలోని రమేశ్ తోటలో పెడుదామని నిర్ణయించుకున్నారు. జానీపాషా, రమేశ్, యాదగిరి, కర్ణాటకకు చెందిన శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఫిబ్రవరి మొదటి వారంలో 5 డ్రమ్ముల స్పిరిట్ తీసుకువచ్చి తోటలో పెట్టారు. జానీపాషా, రమేశ్, యాదగిరి రూ.2 లక్షల చొప్పున రూ.6లక్షలు జమచేసి శ్రీనివాస్‌గౌడ్‌కు ఇచ్చారు. 10 లీటర్ల సామర్థ్యం గల 40 క్యాన్లలో శ్రీనివాస్‌గౌడ్ తెచ్చిన స్పిరిట్‌తో కల్తీ మద్యం తయారుచేసి 20 లీటర్ల పరిమాణం గల 40 బబుల్స్‌లో మూడు రోజులు పులియబెట్టారు. ఆ తరువాత ఒక బబుల్‌ను రూ.10 వేలకు అమ్మాలని శ్రీనివాస్‌గౌడ్ చెప్పాడు. మునుగోడులో వైన్‌షాప్ పార్ట్‌నర్ అయిన జాల వెంకటేశ్‌ను అడుగగా ప్యాకింగ్ సరిగ్గా లేదని, సరిగ్గా ఉంటే తీసుకుంటానని చెప్పాడు. జానీపాషా డ్రైవర్ సాయం ఉపేంద్ర కల్తీ మద్యం పలు ప్రదేశాలకు చేరవేసే క్రమంలో నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు పట్టుకుని విచారించారు. కల్తీ మద్యం గుర్తించి కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. మరోవైపు చండూరు మండలం దుబ్బగూడెం గ్రామంలో ఒక గుడిసెలో నిందితులకు సంబంధించిన 20 బబుల్స్‌లో ఉన్న 400 లీటర్ల మద్యాన్ని స్వాధీనపర్చుకుని ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకున్న దేవరకొండ ఏఎస్పీ మౌనిక, టాస్క్‌ఫోర్స్ సీఐ ఎ.రమేశ్‌బాబు, ఎస్ఐలు మహేందర్, శివప్రసాద్, నాంపల్లి సర్కిల్ సీఐ శ్రీరాజు, ఎస్ఐ శోభన్‌బాబు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

